


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 206 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 4 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు







**అక్షర విజేత, విజయవాడ** వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. నగరంలో డివిజన్‌కు ఒక సీనియర్ ఐఏఎస్‌ను నియమించామని చెప్పారు. 32 మంది ఐఏఎస్ అధికారులు సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పది జిల్లాల నుంచి ఆహారం సమకూర్చామని.. బాధితులకు మూడు పూటలా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చిట్టచివరి బాధితుడికి కూడా సాయం అందాలని స్పష్టం చేశారు. వరదలతో పేదల బాధలు వర్ణనాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహారం అందని బాధితుల నంబర్లు అధికారులకు పంపిస్తున్నాం. ఇబ్బందులపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. నేను కూడా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నా. అధికారులకు రెండు రోజులుగా చెప్పాం.. ఇప్పుడు సరిగా పనిచేయలేదని




## - సిఎంల సహాయ నిధికి అందిస్తానని ప్రకటన

**అక్షర విజేత, విజయవాడ**

రెండు తెలుగు రాష్ట్రాలను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. ముఖ్యంగా ఏపీలోని విజయవాడ, తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. రంగంలోకి దిగిన అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ముందుకు వస్తున్నారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ప్రకటిస్తున్నారు. తాజాగా ఎమ్మెల్యే, నటసింహ నందమూరి బాలకృష్ణ సైతం భారీ విరాళం ప్రకటించారు. వరద బాధితుల సహాయార్థం తన వంతు సాయంగా ఒక్కో రాష్ట్రానికి రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి విరాళంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రుల సహాయ నిధికి ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. '50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది. 50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది.. వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది. ఈ ఋణం తీరనిది. ఈ జన్మ మీ కోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు, అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాల్లో అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మీ నందమరి బాలకృష్ణ' అని పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో లేకున్నా నిరంతర సమీక్ష

- వరదబాధితులను ఆదుకునేలా కార్యాచరణ
- వైసిపి విమర్శలను తిప్పికొట్టిన డిప్యూటీ సిఎం పవన్




2



## వరద బాధితులను ముంపు నుంచి తరలించాం

- 8.5లక్షల మందికి టిఫిన్ ప్యాకెట్లు, అన్నం ప్యాకెట్లు పంపిణీ
- పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేలమంది అవసరం
- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడి



**అమరావతి అక్షర విజేత,**

వరద ముంపు ప్రాంతాల్లో ఎంతో కష్టపడి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. వరద సహాయక చర్యలపై ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళవారం 8.5లక్షల టిఫిన్ ప్యాకెట్లు, 8.5లక్షల అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశాం. 5 లక్షల వాటర్ బాటిల్స్ బాధితులకు అందించాం. వరద నీరు తగ్గిన తర్వాత రోడ్లపై మురుగు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాం. ముంపు 2లో




**అమరావతి అక్షర విజేత,**

కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిపై మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నాయకులతో సమీక్షించారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వైసీపీ అధినేత జగన్ వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు జగన్ కు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతు న్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరిం చారు. వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్... వారిని ఆదుకోవడం లో ప్రభుత్వం దారుణంగా విఫలమైం దని తెలి పారు. కూటమి ప్రభుత్వం ఘోర తప్పిదం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని, అయినా నింద తమపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు.

# వరదబాధితులను ముంపు నుంచి తరలించాం

ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేల మంది కార్మికులు అవసరమవుతారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల కమిషనర్లకు వరద ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాం. ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేకాధికారి ఉంటారు. వరద నీరు తగ్గగానే అగ్నిమాపకశాఖతో కలిసి ట్యాంకర్ల ద్వారా రోడ్లను శుభ్రం చేస్తాం. బ్లీచింగ్, ఫాగింగ్ పనులు చేపడతాం, వైద్యారోగ్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడను మూడు మార్గాల్లో వరద నీరు చుట్టుముట్టిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరు నుంచి ఒకేసారి వరద రావడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని చెప్పారు. జనజీవనం సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రభుత్వం విశ్రమించదన్నారు. ఎక్కడా విద్యుత్ కొరత లేదని, వరద ఉన్న చోట్ల విద్యుత్ పునరుద్ధరిస్తే ప్రాణాపాయమనే.. ముందుజాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు. విజయవాడ వరద ముంపు ప్రాంతంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. 61, 62, 63, 64వ డివిజన్లలో సహాయక చర్యలను పర్యవేక్షించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ బాధితులకు ఆహారం తీసుకెళ్లి మంత్రి పంపిణీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో ప్రజలను ముంపు ప్రాంతం నుంచి బయటకు తీసుకు వచ్చేలా మంత్రి చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులు, సహాయక బృందాలను సమన్వయం చేస్తూ ప్రజలకు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు సహాయక చర్యలు అందించడంలో అధికారులు జాప్యం చేస్తే కఠిన చర్యలుంటాయని మంత్రి జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## ఎన్.ఆర్.ఐ టీడీపీ సౌజన్యంతో ఆహార వితరణ

**- ఆహారపు ప్యాకెట్ల లారీని పంపిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు**

**- ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండల్ గొల్లపూడి**



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
ఎన్.ఆర్.ఐ టీడీపీ సౌజన్యంతో ఆహార వితరణ గావించారు. 8 వేల ఆహారపు ప్యాకెట్లను బాపట్ల జిల్లా, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, మిత్రబృందం చేయూత గావించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయానికి మంగళవారం సాయంత్రం చేరుకున్న ఈ లారీని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు లాంఛనంగా ప్రారంభించి ఆహారపు ప్యాకెట్లను నిరాశ్రయులైన వారికి అందజేయాలని స్థానిక నాయకులకు సూచించారు. ఎన్.ఆర్.ఐ టీడీపీ విభాగం వారికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## బంతిపూల ధరలు కోసం ఎదురుచూపులు చూస్తున్న రైతన్నలు



**రామసముద్రం సెప్టెంబర్ 3 అక్షర విజేత.**
రామసముద్రం మండలంలోని గత కొంతకాలంగా పండగలు పెళ్లిళ్లు లేకపోవడంతో బంతి పూలు ధరలు లేక రైతన్నలు ఉక్కిరిబిక్కిరయ్యారు. శ్రావణమాసం మొదలైతే బంతిపూలు అమ్ముడు పోతాయని ఆశతో బంతిపూల సాగు రైతులు మండలంలో భారీ సంఖ్యలో బంతిపూలు సాగు చేశారు. శ్రావణమాసం మొదలైన ముహూర్తాలు వచ్చిన బంతిపూలు కి ధర మాత్రం పెరగలేదు వినాయక చవితి పండగ కైనా బంతిపూల ధర పెరుగుతుందని రైతులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. వినాయక చవితి మూడు రోజులు ఉండటంతో ఏమాత్రం బంతిపూలు ధరలలో మాత్రం మార్పు కనిపించడం లేదు భారీగా బంతిపూల సాగు చేసిన రైతులకు నష్టం వాటెల్లి రైతులు అప్పుల్లోకి వెళ్లిపోయేది ఖాయమని అనిపిస్తుంది. ఆందోళన చెందుతున్నారు. వారం క్రితం 15/20 ధరలు పలికేవి ఇప్పుడు ఒక బస్తా బంతి పూలు 100 రూపాయలు పలుకుతున్నాయి.ఒక కిలో బంతి 10,12 రూపాయలు పలకడం తో రైతులు దిగులు చెందుతున్నారు. మండలంలోని పలు పంచాయతీ లలో.తిరుమలరెడ్డిపల్లె ఊలపాడు. గుంతలపేట,చొక్కాండ్లపల్లె చెంబకూరు.నారిగానిపల్లె. ఆర్నడం పల్లి,కాప్పల్లె,కే సి పల్లి మాలేనత్తం,అరికెల పంచాయతీ లలో అధికంగా బంతి పూలు సాగు చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు ప్రకృతిని నమ్ముకొని భూమిపై ఆధారపడి ఒక పంట పోతే మరో పంట వస్తు ధన్న ఆశతో పూల పంట వేసి దిగుబడి బాగా వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేదు. చేసిన అప్పులు తీర్చలేక అప్పులు పాలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు





ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు. మీనమేషాలు లెక్కించడం సరికాదు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులూ ఒడ్డి సేవ చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. ఈ కష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలి. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలి. ఆర్థికంగా, నిత్యావసరాలు, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఇలా ఏది వీలైతే అది మీ శక్తిమేర చేయాలి. ప్రభుత్వం తరఫున చేయాల్సిందంతా చేస్తాం. రెండు రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులు, అధికారులకు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. విపత్తు నిర్వహణలో సరిగ్గా పని చేయకుంటే, మంత్రులకైనా వేటు తప్పదని హెచ్చరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. జక్కంపూడిలో విధులు సరిగా నిర్వర్తించని ఓ అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశానన్నారు. వీఆర్‌లో పెట్టిన అధికారులు విపత్తు నిర్వహణ బాధ్యతల్లో సక్రమంగా విధులు నిర్వర్తించ లేదనే ఫిర్యాదులు ఉన్నాయన్నారు. దీనిపైనా విచారణ జరిపిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వివాదాస్పద అధికారులకు బాధ్యతలు అప్పగింత మంచి ఉద్దేశంతో జరిగిందా? లేక ఓవర్ లుక్‌లో అయిందా? అనేది పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.ఏ రకంగా బాధ్యతలు అప్పగించినా పని చేయాలనే మానవత్వం సదరు అధికారులకు ఉండదా? అని ప్రశ్నించారు. టోల్ ఫ్రీ నంబర్‌లు పనిచేయట్లేదనే ఫిర్యాదును అంగీకరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ 5ఏళ్లుగా పక్షవాతం వచ్చినట్లుగా పడి ఉందని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కొత్త కంట్రోల్ రూమ్ వ్యవస్థ పెట్టి వెంటనే సమస్య పరిష్కరిస్తానన్నారు. బ్యారేజీ వద్దకు బోట్లు ఎలా కొట్టుకొచ్చాయని విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తప్పుడు వార్తలు ఇచ్చి ఓ వర్గం మీడియా ఇంకా పరువు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు. ఉదయం నుంచి జరిగిన ఆహారం పంపిణీ వివరాలను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా విధుల్లో ఉన్న అధికారులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 హెలీకాప్టర్ల ద్వారా ఆహార పంపిణీ జరుగుతోందని సీఎంకు అధికారులు తెలిపారు. హెలికాప్టర్, పడవలు, ట్రాక్టర్ల ద్వారా ఉదయం నుంచి ఆహారం, నీళ్లు అందిస్తున్నామని వివరించారు. 5 లక్షల ఆహారం, నీళ్ళ ప్యాకెట్లు సిద్ధం చేసి పంపిణీ చేశామని చంద్రబాబుకు అధికారులు తెలిపారు.100 శాతం ఆహారం పంపిణీ జరగాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకోలేని చోటకు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా మూడు పూటలా ఆహారం అందించాలని తెలిపారు. 36 డివిజన్లలో విధుల్లో ఉన్న అధికారులే ఆహార పంపణీకి బాధ్యత వహించాలని చంద్రబాబు ఆదేశించారు. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలి.. చెత్త రాజకీయాలు వద్దు. ఈ పరిస్థితుల్లో గుడ్లవల్లేరు ఘటనపై ఫోకస్ చేస్తారా? ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై విచారణ చేపడతాం. ఇటీవల కొన్ని ఘటనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. బాబాయ్‌నే చంపిన వారు ఉన్నప్పుడు అనుమానాలు వస్తాయి కదా! విపక్ష నేత ఐదు నిమిషాలు వచ్చి షో చేసి వెళ్లారు. ఆయన ఒక్కరికి కూడా ఆహార పొట్లం ఇవ్వలేదు.ప్రధాని మోదీతో మాట్లాడినప్పుడు మీరున్నారు కదా.. భయం లేదని చెప్పారు. హుద్‌హుద్ సమయంలో నా పనితీరును ఆయన మెచ్చుకున్నారు. నా పట్ల ప్రజల స్పందన చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు' అని చంద్రబాబు అన్నారు. విజయవాడ పర్యటనలో భాగంగా సితార సెంటర్‌కు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు. ఆహారం అందుతుందా..? లేదా..? అని బాధితులను అడిగి తెలుసుకుంటున్నారు. స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా అధికారులపై చర్యలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో లేకున్నా నిరంతర సమీక్ష

**అమరావతి,అక్షర విజేత,**
వరద బాధితులను కనీసం పరామర్శించలేదని వస్తున్న ఆరోపణలు, విమర్శలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆ ఆరోపణలకు వివరణ ఇచ్చారు. కొందరు కావాలని చేస్తున్న ప్రచారం తప్పు.. ఇందులో అర్థం లేదన్నారు. తాను భౌతికంగా వరద ప్రాంతాల్లో పర్యటించకపోయినా.. అన్ని సహాయక కార్యక్రమాలను మానిటరింగ్ చేశానని చెప్పారు. ఆయా శాఖల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశానన్నారు. ఇదే అంశంపై మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి పవన్.. తనపై వస్తున్న ఆరోపణలు, విమర్శలను ఖండించారు. 'నాలుగు రోజులుగా కురుస్థున్న వర్షాలకు రాష్ట్రం అతలాకుతలం అయ్యింది. ఉమ్మడి కృష్ణా జిల్లా మరింతగా ఎఫెక్ట్ అయ్యింది. ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ఇలాంటి ఉపద్రవం ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎవ్వరూ ఊహించని విధంగా తెలంగాణ నుంచి వర్షాల వరద నీరు వచ్చింది. గత ప్రభుత్వం వారు ఏమీ చేయలేకపోయారు. అందువల్లే ఈ పరిస్థితి వచ్చింది. భవిష్యత్తులో ఫ్లడ్ కెనాల్స్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. బుడమేరు వాగును గత ప్రభుత్వం విస్మరించింది. అన్నమయ్య ప్రాజెక్ట్ పరిస్థితి చూశాం. చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూడా గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. విజయవాడపై ప్రత్యేక కోణంలో దృష్టి పెట్టాలి. ఇది ప్రకృతి విపత్తు. రూ. 80 కోట్లు జిల్లాలకు ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. ఇలాంటి విపత్తులు రాకుండా ప్రతి సిటీకి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని పవన్ చెప్పారు. 'సహాయ పునరావాస కార్యక్రమాల కోసం 262 పంచాయతి రాజ్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. 1 లక్షా 72 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నది. 17,645 హెక్టార్లలో ఉద్యానవన పంటలు నష్టపోయాయి. 2,851 కిలో మీటర్లు ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నాయి. వరద తగ్గుముఖం పట్టింది. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బుధవారం నాటికి 5 లక్షల క్యూసెక్కులు వరద నీరు వచ్చే అవకాశం వుంది. అతి తక్కువ సమయంలో ఎఫెక్టీవ్‌గా పని చేశాం. మూడు పార్టీల వ్యక్తులు కలిసి సహాయ కార్యక్రమాలలో పాల్గొనాలి. నా వంతుగా కోటి రూపాయలు సీఎం సహాయ నిధికి ఉడుతలా సాయంగా ఇస్తున్నాను. రాష్ట్ర హితవు కోరే ప్రతి వ్యక్తి ఇలాంటి సమయంలో సహాయ పడాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలుగకూడదనే నేను వరద ప్రాతాలలో పర్యటించలేదు. మా శాఖలు పని చేస్తున్నాయి. వరద బాదితులకు నేను ఎక్కడి నుంచి అయినా ధైర్యం చెప్పవచ్చు. అధికారుల సూచనల మేరకే నేను అక్కడికి వెళ్లలేదు. రెస్క్యూ ఆపరేషన్స్ జరుగుతున్నప్పుడు నేను అక్కడికి వెళితే పరిస్థితి మరోలా ఉంటుందని భావించి.. వరద ప్రాంతాలకు వెళ్లలేదు. వైసీపీ చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కావాలని చేస్తున్న విమర్శలు తప్ప వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదు.' అని పవన్ క్లారిటీ ఇచ్చారు. మరోవైపు విమర్శలపై జనసేన పార్టీ మంగళవారం స్పందించింది. ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకున్న వరద పరిస్థితులతోపాటు సహాయక చర్యలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపింది. అందులోభాగంగా పంచాయతీరాజ్ శాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతోపాటు గ్రామీణ నీటిసరఫరా శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంది.అలాగే క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టంపై నివేదికలను ఆయన పరిశీలిస్తున్నారని చెప్పింది. ఆ క్రమంలో యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆ యా శాఖల ఉన్నతాధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని జనసేన పార్టీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన వివరాలను జనసేన పార్టీ ట్విట్టర్ వేదికగా వివరించింది.



# వర్షాలు వల్ల దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించిన అధికారులు

**అక్షర విజేత లింగా రావుపాలెం**
ఎడ్లపాడు మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామములో గత కొన్ని రోజులు కురుస్తున్న అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి మంగళవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ మరియు నరసరావుపేట ఆర్డీవో స్వర్ణలత విచ్చేసి,అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలోమండల తాసిల్దార్ విజయశ్రీ మండల వ్యవసాయ అధికారి సరిత, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవాడ వరద బాధితులకు కొవ్వూరు నియోజకవర్గం సహాయం





## పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత కొవ్వూరు**

విజయవాడలో వరద బాధితుల సహాయర్థం, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుండి రెవిన్యూ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, త్రివేణి గ్లాస్ ఇండస్ట్రీస్ -2, బొల్లిన శివనాగేంద్ర సహకారంతో తయారు చేసిన 9000 ఆహార పొట్లాలు మరియు 20 వేల వాటర్ బాటిల్స్, 10 వాటర్ పాకెట్స్ సిద్ధం చేయించిన వాహనాలను కొవ్వూరు మండలం పంగిడి గ్రామంలో ప్రారంభించి. ఆ వాహనాలతో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు విజయవాడకు తరలివెళ్లారు.. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ వాడ వరద బాధితులకు నల్లజర్ల రెవెన్యూ ఉద్యోగులు చేయూత





**అక్షర విజేత నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులకు గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నుంచి రెవెన్యూ తరపున 2500 బిర్యానీ ప్యాకెట్లను విజయవాడకు తరలించడం జరుగుతుందని తాసిల్దార్ కృష్ణారావు తెలిపారు .మంగళవారం బిర్యానీ తయారీని కొవ్వూరు సబ్ కలెక్టర్ తనిఖీ చేసి విజయవాడకు పంపిస్తున్నట్లు తెలిపారు

# వంగలపూడి సువార్తను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు





**అక్షర విజేత గణపవరం**

స్థానిక గణపవరం గ్రామం అంబేద్కర్ కాలనీ కి చెందిన వంగలపూడి సువార్తకు కరెంట్ షాక్ తగలడం వల్ల తలకు చెయ్యికి పలు గాయములు అయినవి వెంటనే కుటుంబ సభ్యులు హాస్పిటల్ తీసుకొని పోయారు ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు డాక్టర్ కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకొని వంగలపూడి సువార్తను తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు మరియు పెడవల్లి రాము టరీష్ పరామర్శించారు మరియు అంబేద్కర్ కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెనుముల పెదబాబు పెనుముల రుద్రయ్య పెనుముల పౌలు తదితరులు ఉన్నారు

# కళాశాలకు ఎన్నారై సతీష్ పుస్తకాలు బహుకరణ

**అక్షరవిజేత,కామవరపుకోట :**



మండలంలోని ఆడమిల్లి డిగ్రీ కళాశాలకు ఆడమిల్లి గ్రామానికి చెందిన సింగపూర్ లో ఉండే పారేపల్లి సతీష్ కుమార్ 40 పుస్తకాలు బహుకరించడం చాలా అభినందించదగిన విషయమని ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం కాలేజీ సీపీడీసీ మెంబర్ వీరమల్ల మధు చేతుల మీదుగా 40 పుస్తకాలను కాలేజీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను సింగపూర్ లో ఉన్నప్పటికీ ఈ ప్రాంత విద్యార్థులకు అందజేయాలనే సంకల్పంతో సతీష్ కుమార్ పుస్తకాలను అందజేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా చారిత్రాత్మక, స్ఫూర్తి, అవగాహన, మోటివేషన్ అండ్ ఇన్స్పిరేషన్ కలిగించే పలు అంశాలతో కూడిన పుస్తకాలను సతీష్ కుమార్ పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, ఉమ మరియు అధ్యాపకేతర సిబ్బంది తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాపవరంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



## - ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గందకొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలు ఎన్ డి ఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి . టి వి.రామరావు, టు మెన్ కమిటి. జే. సుబ్బరాయ చౌదరి., టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు.

# నారాయణ విద్యార్థుల ప్రతిభ



**అక్షర విజేత చిలకలూరిపేట**

స్థానిక నారాయణ విద్యార్థు లు సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్ ఖో ఖో పోటీలలో ప్రథమ స్థానం సాధించిన నారాయణ విద్యార్థులు వి కిషోర్ బాబు టీ లోకేష్ మరియు వాలీబాల్ పి జ్యోతి ప్రకాష్ క్రికెట్ లో ద్వితీయ స్థానం సాధించిన కె. పవన్ కళ్యాణ్ టి .విష్ణు విద్యార్థులకు అభినందన ఏర్పాటు చేసి ఎ.జి. యమ్ . లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శేషగిరి రావు, ఏవో స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు కృపారావు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విజయవాడ వరద బాధితులకు సాయం అందించండి

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో

### పిలుపునిచ్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

### - స్పందించిన ఎన్ డి ఏ కూటమి నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా జన్మదిన కేకును కట్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ. విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పిలుపునివ్వడంతో ఆ వేడుకల్లో హాజరైన వారు వెంటనే స్పందించారు వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చారు.వెంటనే విరాళాల సేకరణ మొదలైంది.భారీ వరదల వల్ల నష్టపోయిన విజయవాడ ప్రజలను ఆదుకోవాలని పిలుపునివ్వడంతో సభకు హాజరైన వారందరూ విరాళాలు ఇవ్వడం మొదలుపెట్టారు.ఎమ్మెల్యే పిలుపుతో వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం చూసిన వారందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, టిడిపి మండల అధ్యక్షుడు ఆంద్రు అనిల్, గనిమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, అని శెట్టి గంగరాజు, చప్పటి శివ నాగ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు, మాధవరపు వెంకటేశ్వరరావు, నాయుడు దుర్గాప్రసాద్, యాగంటి వెంకటేశ్వరరావు, సూరిశెట్టి బాలు, సిద్ద తాతబ్బాయి, జాజిమొగ్గలా శ్రీనివాస్, వీర మహిళ కవల సీతారత్న సూర్యకుమారి, పోలు మాటి నాని, ఏ అంజి, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, జన సైనికులు. పాల్గొన్నారు.







## వినాయక చవితి వేడుకలు సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు



**అక్షర విజేత చిలకలూరిపేట**

1 వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియజేయాలి.

2 పంచాయతీ/మున్సిపాలిటీ/ నగర పాలక సంస్థ లేదా ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల తప్పనిసరిగా తీసుకోవాలి. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాదు. అనుమతి

3 వీటితో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పందిళ్ళ/మండపాలు వద్ద ముందస్తుగా మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకోవాలి. ఇసుక

4 పందిళ్లు/మండపాలలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రతలు వహించాలి, ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి.

5 గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. ఏవైనా మార్పులు ఉండే తక్షణమే స్థానిక పోలీస్ లకు తెలియపరచాలి.

6 పందిళ్ళు/మండపాలు వద్ద శబ్దకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు–2000 ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వాడాలి.

7 రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను, రాత్రి సమయాలలో పందిళ్ళు/మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదు.

8 వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు/ఫ్లెక్సీలతో రోడ్డుపైన రాకపోకలకు అంతరాయం కలిగించరాదు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో" బాణసంచాలను ఉపయోగించరాదు.

9 ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దము వచ్చే వాయిద్యాలు అనగా డి. జే తదితరాలకు అనుమతి లేదు.

10 వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క స్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే బండిని మరియు లైసెన్స్ ఉన్న మరియు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉపయోగించవలెను.

11 పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా' విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. ఉండే

12 నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గములలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.

13 ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.

14 పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక

చవితి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. 15. వినాయక పందిళ్ళ వద్ద కమిటీ సభ్యులు ఖచ్చితంగా %జజ% కెమెరాలు ఏర్పాటు చేసుకొనవలెను,

వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే స్థానిక పోలీస్ అధికారులకు/డయల్ 110 తెలియపరచాలని జిల్లా ఎస్పీ సూచించారు.వినాయక చవితి పర్వదినం, ఉత్సవాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసిన మండపాలు/ ప్రదేశాలలో భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. గణేష్ ప్రతిమల భద్రతలో భాగంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం అప్రమత్తంగా ఉండే విధంగా కమిటి సభ్యులు, నిర్వాహకులు అప్రదేశాలలో నిద్రించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండే స్వభావం ఉన్న వస్తువులు ప్రతిమల ప్రాంతంలోదఉంచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజె సౌండ్ సిస్టం లేదా రికార్డింగ్ డాన్సులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలు, ఆయా ప్రాంతాలలో కరెంటు సౌకర్యం, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, మంటలను ఆర్పే వస్తువులు తదితరాలను సిద్ధం చేసుకునేందుకు రెవెన్యూ, పంచాయతీ,మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వేడుకలు ప్రశాంతంగాముగిసేలా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**స్టేషన్ హౌస్ ఆఫీసర్,**
**చిలకలూరిపేట అర్బన్ పి.యస్**

## చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తాం: ప్రత్తిపాటి

### విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి

### క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ బాధితులకు సాయం అందేలా చర్యలు

**అక్షర విజేత చిలకలూరిపేట**

బుడమేరు ముంపుతో వరదల్లో చిక్కుకున్న విజయవాడ నగరంలో చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తామని, అదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇలాంటి కష్టసమయంలో చేతనయితే భుజంభుజం కలిపి పనిచేయాలి తప్ప పనిచేసే వారికి తప్పుడు విమర్శలు చేయడం మనిషన్న వాడికి సరికాదని మాజీ సీఎం జగన్ రెడ్డికి చురకలు వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. స్థానిక 45వ డివిజన్ ఇన్‌ఛార్జిగా ప్రత్తిపాటిని సీఎం చంద్రబాబు నియమించారు. ఈ మేరకు విజయవాడ 45వ డివిజన్‌లోని సితార సెంటర్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, ఏకలవ్య నగర్, బ్రహ్మయ్యనగర్, భగత్‌సింగ్ నగర్‌లో విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు ప్రత్తిపాటి. సితార సెంటర్, జోజినగర్‌లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు దగ్గరుండి ఏర్పాట్లను వివరించారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు ఆహార పొట్లాలు అందేలా సమన్వయం చేస్తున్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జగన్‌రెడ్డి నిన్న హడావుడిగా వచ్చి మోకాళ్లోతు నీళ్లలో దిగి ప్రభుత్వంపై బురదజల్లడానికి వచ్చినట్లు ఉంది తప్ప కష్టాల్లో ఉన్న ప్రజలను, వరద బాధితులపై ఆయనకు ఏమాత్రం సానుభూతి ఉన్నట్లు కనిపించ లేదన్నారు. నిజానికి గత పాలకుల నిర్లక్ష్యమే ఈ వరద ముంపునకు ప్రధాన కారణం అని జగన్‌రెడ్డి డ్రైన్లు, కాల్వలను నిర్లక్ష్యం చేయడం వల్ల వచ్చిన వరద బయటకు వెళ్లకుండా విజయవాడను ముంచిందన్నారు. అలాంటిది ఇప్పుడుప్రభుత్వంపై బురదజల్లాలనే దురుద్దేశంతో హడావుడిగా బెంగళూరు నుంచి వచ్చి హడావుడి చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. పైగా నిన్న మొన్నటి వరకు రెడ్‌కార్పెట్, గ్రీన్ కార్పెట్‌ల మీద తిరిగిన ఆయన ఇప్పుడే మొట్టమొదటిసారి నీళ్లలో దిగారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు నీళ్లలో దిగి ఫొటోలకు ఫోజులిచ్చిపోయారు తప్ప కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆ పార్టీ కార్యకర్తలకు కూడా పిలుపునిచ్చిన పాపానపోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత మూడ్రోజుల నుంచి విజయవాడ కలెక్టరేట్‌లోని ఉండి బాధితులను ఆదుకోవడంపై శ్రమిస్తున్నారన్నారు. బాధితులను ఎలా ఆదుకోవాలి.. వారికి అవసరమైన ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలు ఎలా పంపాలనే దాని పైనే యంత్రాంగం మొత్తాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇవ న్నీ తెలిసీ చంద్రబాబు ఇంటి గురించి రాజకీయ విమర్శలు చేయడం చవకబారుతనం కంటే నీచంగా కనిపిస్తోందన్నారు. ఇప్పుడిప్పుడే ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి తగ్గుముఖం పడుతుందని, బుడమేరులో కూడా వరద తగ్గిందని, 24 గంటల్లో విజయవాడలో ముంపులో ఉన్న ప్రతిఒక్కరికీ ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలతో పాటు ఇతర సౌకర్యాలు ఎక్కడా లోటు లేకుండా కల్పిస్తామన్నారు. డివిజన్ల వారీగా పడవలు, ట్రాక్టర్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు, పాలు, ఔషధాలు సరఫరా చేస్తున్నామన్నారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే వారి కోసం ప్రత్యేకంగా బోటు ఏర్పాటు చేసి ఆస్పత్రికి తరలిస్తున్నామని చెప్పారు. ఆవిధంగా 24 గంటల్లోపు విజయవాడలో సాధారణ స్థితి నెలకొనే వరకు అధికార యంత్రాంగం మొత్తం బాధితుల పక్షాన, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## జాబ్ మేళా ను ప్రారంభించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





**అక్షరవిజేత,నంద్యాల :**

గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బొమ్మల సత్రం నందు వైబి శ్రీధర్ రెడ్డి పిడి డిఆర్డిఏ సోమశివారెడ్డి జేఈవో పివీ ప్రతాప్ రెడ్డి డిఎస్డిఓ ఏపీ ఎస్ఎస్ డి సి కే సుబ్బన్న డిపిఓ ఏపీ ఎస్ ఎస్ డి సి డి హుస్సేన్ బాబు ఎన్టిఓ ఏపీ ఎస్ ఎస్ డి సి 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 8 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 750 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు.20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు.ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సర్పంచ్ భరత్ బాబు ను పరామర్శించిన మాజీ హోం మంత్రి తానేటి వనిత

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామసర్పంచ్ బొంతా భరత్ బాబు మాతృమూర్తి ఝాన్సీ గుండెపోటుతో మృతి చెందడం పట్ల మాజీ హోం శాఖ మంత్రి తానేటి వనిత భరత్ బాబు ను కలసి సంతాపం వ్యక్తం చేశారు.స్వర్గీయ ఝాన్సీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు



# రోగులు గర్భిణీలకు రొట్టెలు,పాలు, పండ్లు పంపిణీ

**అక్షర విజేత, గోకవరం.**

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ప్రదీప్ కుమార్, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, తొరం తేజ, చిరంజీవి,దుర్గ ప్రసాద్, సుదర్శన్, ఉమా తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరం పై మెరుపు దాడి 5 మంది అరెస్ట్

**రామసముద్రం సెప్టెంబర్ 3 అక్షర విజేత.**

రామసముద్రం మండలం చొంక్మాండ్ల పల్లె పంచాయతీ బిక్కం వారిపల్లె పేకాట శిబిరంపై దాడి చేసి ఐదు మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.వివరాలు చొక్మాడ్లపల్లి పంచాయతీ బిక్కంవారి పల్లి సమీపంలోని చింత తోపులో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 12480 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.



# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పెన్నులు పంపిణీ







## నౌలేకల్లు జనసేన యువత ఆధ్వర్యంలో

**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:-**

పెద్ద కడబూరు మండల పరిధిలోని నౌలెకల్లు గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా మంగళవారం మండల నాయకులు రాజు, గోవిందు ఆధ్వర్యంలో విద్యార్థులతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు గోవింద్ తో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా విద్యార్థులతో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి, అనంతరం విద్యార్థులకు పెన్నులు, కలర్ పెన్సిళ్లు, విద్యార్థులకు అవసర నిమిత్తం కొన్ని వస్తువులు పంపిణీ చేశామని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ గారు ప్రకృతి ప్రేమికులనీ, అందుకోసమే ఆయన అటవీ, వన్యప్రాణి రక్షణ శాఖలను తీసుకున్నారని గుర్తు చేశారు. అలాగే పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి విద్యులకు ప్రకృతి పట్ల ప్రేమని చూపాలని, ప్రకృతికి మనం ఏమి ఇస్తే, అది మనకు తిరిగి ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపాల్,బాబు, పవన్, సురేష్,మణికంఠ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు నల్లజర్ల జనసేన పార్టీ చేయూత

**అక్షర విజేత, నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గంలో ప్రజానీకానికి వరద బాధితులకు సాయం అందించండి అని పిలుపునివ్వడంతో నల్లజర్ల మండలం జన సైనికులు వీర మహిళలు స్పందించి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఆయన విజయవాడలో వరద సహాయ కార్యక్రమంలో ఉండగా ఫోన్ చేసి అక్కడ ఏమీ అవసరం అని అడగగా అన్ని రకాలుగా వరద బాధితులను ఆదుకుంటున్నారు కానీ ప్రస్తుతం అత్యవసరంగా వాటర్ అనేది ఈ ప్రాంతంలో లేదు మీ సహాయంతో వాటర్ బస్తాలను పంపండి అని జనసైనికులకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరడం తో.తక్షణమే స్పందించిన జనసేన నల్లజర్ల మండలం నాయకులు వెంటనే విజయవాడ వరద బాధితులకు తగినంత మంచినీరు ఇస్తామని. కవులూరు సత్తిబాబు తెలిపారు.





# తమ డిమాండ్ల సాధనకై ఆశా వర్కర్ల నిరసన




**అక్షర విజేత, దేవరపల్లి**

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని యాదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్లు నిరసన తెలియజేశారు.ఒప్పంద జీతాలు వెంటనే ఇవ్వాలని జీవోలు విడుదల చేసే వరకు ఆశా వర్కర్ల రిటైర్మెంట్ ఆపాలని వర్క్ ప్లేస్ లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని ఉద్యోగ కాలపరిమితి 62 సంవత్సరాలకు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ గ్రూప్ ఇన్సూరెన్స్ వెటర్నరీ లీవ్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కే భారతి డి సరోజిని బీవీసీత ఎస్ చంద్రకళ తదితర ఆశాలు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు 2500 ఆహార పొట్లాలను పంపిణీ చేయడానికి దేవరపల్లి నుండి బయలుదేరి వెళ్లారు. వాహనానికి దేవరపల్లి తాసిల్దార్ ఈ రాజ్యలక్ష్మి జండా ఊపి ప్రారంభించారు. ఆ వాహంతో పాటుగా ఆర్ ఐ డి వెంకటేష్, ఎమ్మార్వై ఎం శంకర్, వీఆర్వోలు విజయవాడకు తరలి వెళ్లారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించిన షేక్ ఫర్వాతుల్లా ను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపిఎస్



**అక్షరవిజేత.నంద్యాల :**

ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1వ తేదీలలో తిరుపతిలోని సంస్కృత సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో భాగంగా నంద్యాల త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి షేక్ ఫర్వాతుల్లా బంగారు పతకం సాధించడం జరిగింది. బంగారు పతకం సాధించడంతోపాటు వచ్చే నెల 17నుండి 20వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారు. జాతీయ స్థాయి పోటీలలో పథకాలు సాధించి రాష్ట్రానికి మరియు జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. బంగారు పథకం సాధించిన క్రీడాకారుడిని ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపిఎస్ మరియు త్రీ టౌన్ సీఐ సూర్య మౌళి అభినందించారు.నంద్యాల పోలీస్ కార్యాలయం.

## పోతవరంలో ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమం

**అక్షర విజేత, నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం. నల్లజర్ల మండలం పోతవరంలో ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఎంతోకాలంగా ఉన్న తన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఆసుపత్రి డాక్టర్కు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యూనియన్ నాయకురాలు. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:-**
కేక్ కటింగ్ చేసి కార్యకర్తలతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారు సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు మంత్రాలయం లో మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి అధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు కి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువా పూలమాలతో సన్మానించి కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే కోసిగి యువ నాయకుడు తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, క్లస్టర్ ఇన్ చార్జి జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్టా రెడ్డి అధ్వర్యంలో పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు కి పుట్టిన రోజు సందర్భంగా భారీ గజమాల వేసి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, వట్టేప్ప గారి నరసింహులు, తిక్కస్వామి గౌడ్,నాడిగేని వీరారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఉసేని,నరసింహారెడ్డి ,ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, నీలకంఠ, క్రిష్ణ, నాగేష్,కోసిగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గౌరీపట్నంలో ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం. దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం వైద్యులకు తమ సమస్యలు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నల్లజర్ల లో ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం





**అక్షర విజేత, నల్లజర్ల**
గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తమ సమస్యలు పరిష్కారం కోసం ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తం చేసి ఆశ వర్కర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు తమ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లుకు వేతనాలు పెంచాలని దర్నా.......
## సి ఐ టి యు పద్మ.







**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో కోటనందూరు పీహెచ్సీ , పి.కొట్టం పిహెచ్సిల వద్ద ధర్నా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని ,ఆశ వర్కర్ల సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపించిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము. కోటనందూరు సిఐటియు మండల కార్యదర్శి షేక్ పద్మ మాట్లాడుతూ ఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన ఆశాలు రిటైర్మెంట్ జీవోలు విడుదల అయ్యే వరకు ఆ పాలని రికార్డులు వెంటనే ఇవ్వాలని , కలకత్తా మెడికో విద్యార్థిని హత్యాచారం హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని , కలకత్తా ట్రైన్ ఈ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కట్నంగా శిక్షించాలని, పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళా రక్షణ చట్టం చేయాలని అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాల్లో కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పి ఎచ్ సి ల డాక్ట రులకు వినతిపత్రంలను అందచేసారు.ఈ కార్యక్రమంలో మరియారత్నం సత్యవతి కృష్ణవేణి పీ వెంకటలక్ష్మి %దీ% సత్యవతి కమలా రాణి నూక రత్నం అమ్మోజి లక్ష్మి రత్నం నూక రత్నం వెంకటలక్ష్మి మహాలక్ష్మి రాజేశ్వరి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లిలోఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని, నిరసన కార్యక్రమం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం నాడు ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని. ఆశా వర్కర్ల సమస్య పై కుటుంబ సంక్షేమ శాఖఅధికారులు యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలను వెంటనే ఇవ్వాలని. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆశా వర్కర్లకు విడుదల చేయవలసిన ఒప్పందాల జీవోల విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖఅధికారులు వర్కర్లకు రిజిస్టర్స్ ఇస్తామని అప్పటివరకు వర్కర్లను ఇబ్బంది పెట్టవద్దని పాత రిజిస్టర్ లోనేవ్రాయాలని క్రింది జిల్లా అధికారులకుసూచనలుఇచ్చినప్పటికీ వర్కర్లకు సంబంధం లేని అనేక రిజిస్టర్లు పెట్టించిరికార్డులు వ్రాయించే పని చేస్తున్నారు. ఒక గంట పర్మిషన్ ఒక రోజు సెలవు కావాలన్నా అధికారులు దయదాక్షిన్యాలపై ఆధారపడవలసి వస్తుంది.ఆశ వర్కర్లకు సంబంధంలేని ఎన్ఐఈపి ఇతర కొన్ని ఆన్లైన్ వర్కులు చేయిస్తున్నారు. వ్యాక్సిన్ క్యారియర్లు.తెప్పించడం, అటెండెన్స్ రిజిస్టర్ మెయింటినెన్స్ చేయించడం, ఉదయం నుండి సాయంత్రం వరకు వైయస్సార్హెల్త్ క్లినిక్ లు,సచివాలయంలో . పీహెచ్సీ, యూపీహెచ్సీలు వద్ద కొన్ని చోట్ల ఓపి డ్యూటీలు వేయటం, ఈ సమస్యలన్నీ నిరంతరం ఎదుర్కొంటున్నారు. ఈ స్థానిక సమస్యలపై ప్రభుత్వం జిల్లా వైద్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ఏపీ



ఆశా వర్కర్లు యూనియన్ సిఐటియు మండల నాయకురాలు మల్లెపూడి వెంకటలక్ష్మి, శ్రీ లక్ష్మీ ప్రసన్న, టీ ఇందిరా, ఎస్ స్వర్ణ, ఎస్ ఝాన్సీ, ఎం ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ పాల్గొన్నారు అనంతరం వైద్యులకు వినతిపత్రాన్ని అందజేశారు

# పిల్లలకు గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషక ఆహారం తీసుకోవాలి, సిపిడిఓ పద్మావతి

**గోపాలపురం మండలం అక్షర విజేత,**
పిల్లలకు గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పౌష్టిక ఆహారం తీసుకోవాలని సిపిడిఓ పద్మావతి అన్నారు. మంగళవారం వదలకుంట గ్రామంలో మహిళా అభివృద్ధిశిశు వు సంక్షేమ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిడిఓ పద్మావతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆహారం అలవాట్లపై అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆహారం తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు. బిడ్డకు 7వ నెల నుండి రెండవ సంవత్సరం వచ్చేంతవరకు బిడ్డకు అనుబం ఆహారం, తల్లిపాలు, పై ఎన్ని రకమైన ఆకుకూరలు ఏ రకమైన పప్పు దినుసు తింటే ఆరోగ్య పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ఫ్రీ స్కూల్ ఉపయోగాలు ఫుడ్ ఎగ్రిబిస్ ద్వారా విచారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నపూడి మనమ్మ, సూపర్వైజర్ జీవి రవణమ్మ, సచివాలయం సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.



# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**
ఇటీవల ఉద్యోగుల బదిలీల విషయంలో కొంతమంది నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు తన పేరు చెప్పుకొని నియామక పత్రాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామక పత్రాల పేరుతో డబ్బులు వసూలు చేసే దళారులను మరియు నాయకులను నమ్మవద్దని ఆయన అన్నారు. నా పేరు చెప్పుకొని ఉద్యోగులు , ఇతర సిబ్బంది మరియు దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని , ఏదైనా విషయం ఉంటే తన వద్దకు నేరుగా రావాలని ఆయన పిలుపునిచ్చారు. తన పేరు చెప్పుకొని మోసాలకు పాల్పడుతున్న మండల నాయకులు మరియు స్థానిక నాయకులు ఎవ్వరిని నమ్మవద్దని ఆయన హితవు పలికారు . అవినీతికి పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తనకు గాని పార్టీకి గాని నష్టం కలిగించే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని , అవసరం అయితే మా పార్టీ నాయకుడితో మాట్లాడి పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తానని ఆయన హెచ్చరించారు . తాను కూడా సామాన్య కుటుంబం నుంచే ఈ స్థాయికి వచ్చానని , మీరు ఇచ్చిన ఈ హోదాను ఎప్పటికీ మర్చిపోను అని తెలిపారు. పదవులు ఎప్పటికీ శాశ్వతం కావని , ఈ రోజు ఉండి , రేపు పోయే పదవుల కోసం తాను తాపత్రయపడనని , ఎప్పటికీ నిలిచిపోయే మంచి కోసం తాను తపిస్తానని వ్యాఖ్యానించారు. నిరాడంబరంగా జీవించే తనలాంటి వ్యక్తిని నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారని , ఇటీవల తనకు బహుకరించి వాహనాన్ని సైతం తృదించానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను సౌకర్యంగా మరియు విలాసంగా ఉండటం ముఖ్యం కాదు అని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నప్పుడే తనకు నిజమైన సంతోషమని అన్నారు. ఎమ్మెల్యే అయిన అతి కొద్ది కాలంలో తాను చేసిన అభివృద్ధిని ఓర్వలేక తనపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎటువంటి అవాంతరాలు ఎదురైన నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు ను పూర్తి చేసినప్పుడు మరియు నిర్వాసితులకు నష్టపరిహారం అందినప్పుడే తన జీవితానికి ఓ అర్థం మరియు పరమార్థం ఉంటుందని ఆయన అన్నారు . పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తాను నడుచుకుంటానని , ఆయన ఆదేశించిన మార్గంలోనే తాను నడుస్తానని తెలిపారు. సామాన్యులను సైతం అధికారానికి దగ్గర చేసేది ఒక్క జనసేన పార్టీ అని , మరే ఇతర పార్టీ కూడా అటువంటి సాహసం చేయదని , ఇందుకు ఉదాహరణ తానేనని ఆయన వ్యాఖ్యానించారు.

# పుట్టినరోజు వేడుకల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం...

## కళ్లులేని బాధితునికి రూ 10 వేలు, 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు



**అక్షరవిజేత,భీమవరం :**
పుట్టినరోజు వేడుకల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో పోకల కిషోర్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించి కళ్లులేని తిరుమాని బాలకృష్ణకు రూ 10 వేలు ఆర్థిక సహాయం, 250 మంది మహిళలకు ఉచితంగా ఎమ్మెల్యే అంజిబాబు చేతుమీదుగా చీరలు పంపిణి చేశారు. సేవాభావాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటో కాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు బాబి, యిర్రింకి సూర్యారావు, జనసేన రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, భీమాల శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ అభిమాని నటుడు పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో చేయడం ఎంతో గొప్ప విశేషమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి పాతపూడి రాంబాబు, గుద్దటి త్రిమూర్తులు, శ్రీరాములు, గరికిపాటి చిట్టి, చల్లా రాము, యాస అనిల్, కొప్పినీడి బాబీ, సుంకర చందు, యాడ్లపల్లి రాంబాబు, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం నుంచి 10 వేల పులిహోర పొట్లాల పంపిణీ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...

## మానవతా దృక్పథంతో వరద సహాయ చర్యల్లో పాలు పంచుకోవాలి...



**అక్షరవిజేత,భీమవరం :**
మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు వరద సహాయ చర్యల్లో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రేయాస్ గ్రాండ్ ఇన్ హోటల్ డైరెక్టర్ యర్రా రాధాకృష్ణ ఆధ్వర్యంలో విజయవాడ బాధితులకు 10 వేల పులిహోర ప్యాకెట్లు అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. భీమవరం నుంచి దాతలు ముందుకు రావడం ఎంతో గొప్ప విశేషమని, విజయవాడలో ఏర్పడిన అకాల వరదల కారణంగా అల్లాడుతున్న బాధితులను ఆదుకునేందుకు సాయంగా భీమవరం నుంచి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నుంచి 10 వేల పులిహోర పొట్లాలు పంపించే వాహనాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో మలిశెట్టి చినబాబు, సత్తిబాబు, పెన్మెత్స రమేష్ రాజు, రాపర్తి మల్లి, నల్ల సత్యనారాయణ, చిన్నా, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, వబిలిశెట్టి రామకృష్ణ, మంగదొడ్డి మహేంద్ర, చల్లా రాము, కొప్పినిడి బాబి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా కొనసాగుతున్న ఆహారం పంపిణీ

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
విజయవాడ రూరల్ మండల పరిధి లోని గొల్లపూడి గ్రామపంచాయతీ నల్లగుంట లోని వరద ప్రభావిత ప్రాంతాలలో మంగళవారం నాడు ఉదయం నుంచి నిరంతరాయంగా బోజనం మంచినీరు,కూడిన ప్యాకెట్ లను తెదేపా కార్యకర్తలు ప్రతేకంగా ఏర్పాటుచేసిన గోదాములో ఉన్న వరద బాధితులకు స్వయంగా అందజేశారు.స్థానిక నాయకులతో కలిసి ప్రతేకంగా తయారుచేసిన ఆహారం పోట్లాలను వరద బాధితులకు అందజేస్తూ ముందుకు సాగారు,నియోజకవర్గం లో వరదలు వలన ఏవ్వరు కూడా ఆహారం లేక నీరు దోరకక ఇబ్బంది పడకూడదనే అలోచనతో తెదేపా కార్యకర్తలునేను సైతం అంటూ తన వారి కోసం నిరంతరం తపిస్తూ పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నల్లగుంట తెదేపా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# యనమల రాజేష్ జన్మదిన వేడుకలు ....





**అక్షర విజేత కోటనందూరు.**
.ప్రజాభినేత యనమల రాజేష్ కు ప్రజా నీరాజనాలు.తుని రాజకీయ ముఖ చిత్రంలో ఆశాకిరణం వెలుగొందుతూ పిలిస్తే పలికే జనబాంధవుడిగా జనం నచ్చే మెచ్చే నేత యనమల రాజేష్ .అందుకే ఆయన బర్త్డే సెలబ్రేషన్స్ కు ఆబాలగోపాలం తరలివచ్చి కథానాయకుడు యనమల రాజేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.తేటగుంట సమీపంలోని వన్ కన్వెన్షన్ హాలులో జరిగిన యనమల రాజేష్ బర్త్డే వేడుకలకు తుని నియోజకవర్గ అతిరధ మహారధులు హాజరైయ్యారు.యనమల రాజేష్ జన్మదిన వేడుకలు జాతరను తలపించింది.అభిమానులుకూటమి నేతల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసిన రాజేష్ కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్ చింతంనీడి అబ్బాయి,కోడా రమణ,చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, రామచంద్రరాజు,కొయ్యా శ్రీను,కొయ్యా కేశవ్, చొక్కా అప్పారావు, సత్యదేవ హ్యాచరీ అధినేతలు యాదాల సతీష్, రామకృష్ణ సోదరులు,అంకారెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు,గజ్జి రాంబాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వివిధ పంటలులోఅధిక వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు




**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:-**
ప్రత్తి నీటిముంపుకు గురైనప్పుడు పిందెలు కాయలు రాలిపోవడం, ఆకులు ఎర్రబారడం, వడిపోవడం జరుగుతుందని, నీటి ముంపుకు గురైనప్పుడు మురుగు నీటిని తీసివేయడంతో పాటుగా, ఎండగా ఉన్న సమయంలో పోటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా 10 గ్రా యూరియాని లీటర్ నీటిలా కలుపుకొని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారీ చేసుకోవాలి. తర్వాత ఎకరానికి 30 కిలోల యూరియా, 20 కిలోల పోటాష్ ఎరువులను పైపాటిగా వేసుకోవాలని, తర్వాత అంతర సేద్యం చేసుకోవాలి. దీని వల్ల పొలం త్వరగా ఆరడంతో పాటు, వేరు వ్యవస్థకు ఆక్సిజన్ లభ్యమవుతుంది. ఇటువంటి వాతావరణ పరిస్థితుల్లో వేరు కుళ్ళు తెగులు, కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా ఆశించి పంటలకు నష్టాన్ని కలుగజేస్తాయి. కనుక వేరుకుళ్ళు తెగులు నివారణకు పొలంలో నీరు తీసివేసిన తర్వాత 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటిలో కలుపుకొని తెగులు సోకిన పాదుల చుట్టూ వేరు తడిచేలా పోయాలి. కాయ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 100 మిల్లి గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ం 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి 2-3 సార్లు పిచికారీ చేసుకోవాలి.

**మిరప:** "మిరప లో అధికంగా నీరు ఉన్న పొలాల్లో 10 గ్రాములు 19:19:19 లీటర్ నీటిలో కలుపుకుని మరియు పొటాషియం నైట్రేట్ 10 జి గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. నారుకుళ్లు మొద్దులు కుళ్ళు తెగ్గులుకి కబేడిజమ్ 1గ్రా ం మాంకోజెబ్ 2 గ్రా లేదా 3 జి లీటర్ నీటికి కలిపి మొదలు తడిచే లాగా పిచికారీ చేయాలి.

**కంది :**కంది పొలాల్లో అధికంగా నిల్చి పోయిన నీటిని తీసేయాలి 10 గ్రా 19:19:19 లీటర్ నీటిలో కలుపుకుని మరియు పొటాషియం నైట్రేట్ 10 జి గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**వరి :**వరి నారుమడిలో పైన ఆకులు పసుపు రంగుకు మారినచో అన్నభేది 5 గ్రా లీటర్ నీటికి మరియు నిమ్మొప్పు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**ఉల్లిగడ్డబీ** అధిక నీరు నిలబడకుండా చుసుకోవాలి. అధిక వర్షపాతం వల్ల ఉల్లిగడ్డి కుళ్ళు తెగులు, రావడ0 జరుగుతుంది. కుళ్ళు నివారణకు సాఫ్ కార్బెండిజం ం మాంకోజెబ్ 1 కే. జి ఏకరాకి లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 50% 500 గ్రాములు ఇసుకలో కలిపి భూమిలో చలు కోవాలి.

**ఇట్లు**
**వ్యవసాయశాఖజి**

# పశ్చిమగోదావరి జిల్లా నుండి విజయవాడ వరద బాధితులకు పెద్ద ఎత్తున సహాయం...

**సోమ, మంగళవారాల్లో 1,98,960 ఆహార పొట్లాలు, 70 వేల వాటర్ ప్యాకెట్లు, 1.15 లక్షల బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, రస్కులు, బన్నులు విజయవాడకు తరలింపు...**

**దాతలకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**





**అక్షరవిజేత,భీమవరం:**
విజయవాడ ప్రాంతవాసులు అకాల వరదలలో చిక్కుకోవడంతో ప్రభుత్వ సూచనల మేరకు పశ్చిమగోదావరి జిల్లా నుండి పెద్ద ఎత్తున వరద సహాయాన్ని అందజేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న వరద సహాయ చర్యల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా నుండి 1,98,960 ఆహార పొట్లాలు, 70 వేల వాటర్ ప్యాకెట్లు, ఐదు వేల ఆఫ్ లీటర్ వాటర్ బాటిల్స్, 1,15,100 బిస్కెట్ ప్యాకెట్స్, 14 వేల బన్స్, 22 వేల రస్కుల ప్యాకెట్స్ వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు, అసోసియేషన్స్, విద్యాసంస్థలు, ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు, తదితరులు సహకారంతో విజయవాడకు ప్రత్యేక వాహనాల ద్వారా పంపడం జరిగిందని తెలిపారు. పకృతి వైపరీత్యాల సమయంలో ఆపన్న హస్తం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.సోమవారం ఇలాలి 85,500 ఆహార పొట్లాలు, 45 వేలు వాటర్ ప్యాకెట్లు, 5 వేల ఆఫ్ లీటర్ వాటర్ బాటిల్స్, 1,14,500 బిస్కెట్ ప్యాకెట్లను భారతీయ విద్యా భవన్ గోదావరి విద్య వికాస్ చైతన్య సొసైటీ, నరసాపురం స్వర్ణాంధ్ర కాలేజ్, తాడేపల్లిగూడెం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉద్యానవన యూనివర్సిటీ, నిట్ యూనివర్సిటీ, వాసవి ఇంజనీరింగ్ కాలేజ్, శశి ఇంజనీరింగ్ కాలేజ్, భీమవరం విష్ణు కాలేజిల సహాయ సహకారాలతో ఆహార పదార్థాలను పంపడం జరిగింది. మంగళవారంలి 1.15 లక్షల ఆహార పొట్లాలు తయారు చేసి పంపే క్రమంలో మధ్యాహ్నం 80,760, రాత్రికి 32,700 ఆహార పొట్లాలను తయారు చేసే పంపగా, వీటితోపాటు రస్క్ లు 22 వేలు, బన్స్ 14 వేలు, 600 బిస్కెట్ ప్యాకెట్ లు, 25 వేలు వాటర్ ప్యాకెట్స్ విజయవాడకు పంపడం జరిగిందని తెలిపారు. వెస్ట్ గోదావరి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ 9,800, భీమవరం ప్రాన్ ఎక్స్పోర్ట్ అసోసియేషన్, చైతన్య గోదావరి విద్యా వికాసం 6 వేలు చొప్పున, తౌడు కొట్టు సుబ్బరాజు, తిరుమల కాలేజీ, సంధ్యా మెరైన్స్, దేవాదాయ శాఖ, ఎఫ్ ఎఫ్ టి ఫుడ్ ఫ్యాక్ట్ కంపెనీ, తాడేపల్లిగూడెం శశి కాలేజ్ గ్రూపు 5 వేలు చొప్పున, భీమవరం విష్ణు కాలేజీ, తాడేపల్లిగూడెం ఎన్ కే గ్రూప్ నంద్యాల కృష్ణమూర్తి 4 వేలు చొప్పున, ఆకివీడు చాంబర్ ఆఫ్ కామర్స్ 3,500 వేలు, హాట్ లైన్స్ బాబు, కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ 3 వేలు చొప్పున, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ 2,500, జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం 2 వేలు ఆహార పొట్లాలను మంగళవారం మధ్యాహ్నం నాటికి అందజేయగా, మంగళవారం రాత్రికి పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ 6,700, తాడేపల్లిగూడెం ఎన్ కే మెరైన్స్ 6 వేలు, తణుకు ఆంధ్ర షుగర్స్, దేవాదాయ శాఖ 5 వేలు చొప్పున, ఇరగవరం వన్ బెర్రీ లిమిటెడ్ ఫార్మా కంపెనీ మరియు ప్లట్స్ ఇండస్ట్రీస్ 4 వేలు, లయన్స్ కృష్ణంరాజు, తౌడు కొట్టు సుబ్బారావు 3 వేల చొప్పున ఆహార పొట్లాలను అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వరద సాయానికి ఆహార పదార్థాలు అందజేయడంలో గత రెండు రోజులుగా నిరంతరం పనిచేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వరద సహాయంలో విద్యా సంస్థల దాతృత్వం మరువలేదనిధీ....

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





**అక్షరవిజేత,భీమవరం:**
మంగళవారం స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, భీమవరం ప్రాన్ ఎక్స్పోర్ట్స్ అసోసియేషన్ ఆనంద ఇన్ లో విజయవాడ వరద బాధితులకు తయారు చేయిస్తున్న వంట పదార్థాలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అందరూ చేయి చేయి కలిపితేనే వరద పరిస్థితుల నుండి ప్రజలను రక్షించుకోగలుగుతామన్నారు. ఏదైనా అనుకోని విపత్తు సంభవించినప్పుడు మంచి ఆలోచన చేసి బాధితులకు సహాయం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు భీమవరం ప్రాన్ ఎక్స్పోర్ట్స్ అసోసియేషన్ 6 వేలు, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం 2,500 ఆహార పొట్లాలను తయారు చేయించి విజయవాడకు పంపించడం జరిగింది.

# మర్యాదపరంగా కలిసిన సి ఐ సుబ్బనాయుడు ని ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సభ్యులు

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు (సిఐ) సుబ్బ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్స్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా-అశోక్ కుమార్ కొచ్చర్ల చందు,షేక్ ధరియవలి,రావిపాటి రాజా...



# ఆదోని నూతన సబ్ కలెక్టర్ గా మౌర్య భరద్వాజ్!



**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:-**
జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారికి పూల మొక్క అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన ఆదోని నూతన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.

## వరద సహాయక చర్యల్లో భాగంగా రెండవ రోజు పశ్చిమగోదావరి నుండి

**ఆహార పొట్లాలు తరలింపు ... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**అక్షరవిజేత,భీమవరం :**
విజయవాడ వరద బాధితులకు సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున వేలాది ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్, బన్నులు, మందులు, బిస్కెట్ ప్యాకెట్లు విజయవాడకు ప్రత్యేక వాహనములలో తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా విష్ణు కాలేజ్ విద్య సంస్థ 4 వేల ఆహార పొట్లాలు విష్ణు కాలేజీ నందు తయారుచేసి అందజేయగా, లైన్స్ క్లబ్ తరపున 3 వేల ఆహార పొట్లాలను ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద విజయలక్ష్మి క్యాటరింగ్ తయారు చేయించడం జరిగింది. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న క్యాంటీన్లో 500 ఆహార పొట్లాలను సిద్ధం చేయగా, తయారు చేస్తున్న ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించి రుచి చూశారు. పరిశుభ్రమైన వాతావరణం లో ఆహార పదార్థాలను తయారు చేయడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు.భీమవరం శ్రీసత్య సాయి సేవాసమితి రాయప్రోలు చలపతి బృందం 5 వేల బిస్కెట్ ప్యాకెట్లు, రస్కులు, తణుకు సత్య సాయి సేవా సమితి 5 వేల వాటర్ ప్యాకెట్స్ అందించగా, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి విజయవాడ పంపుటకు జెండా ఊపి వాహనాన్ని జిల్లా కలెక్టర్ నాగరాణి కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తాహసిల్దార్ రావి రాంబాబు, కాళ్ళ ఇంచార్జ్ తాసిల్దార్ నాగార్జున, డిపిఓ కె.విక్టర్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకట రాజు, రాయప్రోలు చలపతి, గోపిశెట్టి మురళీ, నందమూరి రాజేష్, లైన్స్ క్లబ్ సిహెచ్ కృష్ణంరాజు, నడింపల్లి మహేష్ కుమార్, పేరిచర్ల మూర్తి రాజు, గోపిశెట్టి మురళీకృష్ణరావు,బండ కుమార్, వెంకటరత్నం స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అహార పదార్థాలు పంపిణీ

**అక్షర విజేత,విస్సన్నపేట**
విస్సన్నపేట మండలంలోని వాసవి క్లబ్ మరియు తెలుగుదేశం పార్టీ నుండి వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపు మేరకు ఎంపీ శివబాధ్(చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గార్ల ఆశయ సాధనలో భాగంగా మంగళవారం విస్సన్నపేట మండల కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ తహసీల్దార్ మోతియా సమక్షంలో వరద బాధితుల సహాయార్థం తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ సీనియర్ మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి సత్యనారాయణ దంపతుల సహకారంతో సుమారు 18 వేల రూపాయల విలువ కలిగిన పచ్చళ్ళు,అలాగే విస్సన్నపేట వాసవి క్లబ్ కమిటీ అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో సుమారు 30 వేల రూపాయల విలువైన ఆహార పదార్థాలు,పులిహోర పొట్లాలు ఏర్పాటు చేసి ఎమ్మార్వో సూచనలు మేరకు వరద బాధితులకు అందించేందుకు తోడ్పాటును అందించారు, ఈ కార్యక్రమంలో నాదెళ్ళ.నాగమణి, ఆకుల.రాధాకృష్ణ, నాదెళ్ల.సత్యనారాయణ,రెడ్డి వెంకటేశ్వరరావు, పలగాని మాధవరావు,నరేంద్ర,మహమ్మద్ అమీర్, వాసవి క్లబ్ సభ్యులు వాసవి క్లబ్ అధ్యక్షులు పల్లెపోతుల.చక్రవర్తి,వాసవి వనితా క్లబ్ మహిళా అధ్యక్షురాలు నీలిమా,వాసవి క్లబ్ ట్రెజరర్ గంగిశెట్టి.మధు బాబు,కేశవ గుప్తా, సంకా.మాధవి,దేవి,దాతలు కుక్కడపు.శ్రీనివాసరావు (రైస్ మిల్),నాగుబండి.రమేష్ (రైస్ మిల్), దారా.ప్రవీణ్ బాబు,సంకా.లక్ష్మణరావు మొదలైన వారు కార్య క్రమంలో పాల్గొన్నారు.

